# హనుమంత వాహనంపై కోదండరాముడు

## కనుల పండువగా శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు



**తిరుమల, సెప్టెంబర్ 29(ఎల్లో సింగం):**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజు ఉదయం జరిగిన హనుమంత వాహనసేవ భక్తిశ్రద్ధలతో నిండి సాగింది. శ్రీ కోదండరాముని అవతారంలో శ్రీ మలయప్ప స్వామివారు ధనుస్సు, బాణం ధరించి భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవ ప్రారంభమైన వెంటనే భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పిస్తూ 'జై శ్రీరాం' నినాదాలతో గగనాన్ని మార్మోగించారు. చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు అద్భుత భక్తి రసాన్ని చిమ్మింది. హనుమంతుడు భగవద్భక్తిలో అగ్రగణ్యుడిగా, రామాయణంలో మారుతి స్థానం అపూర్వమైనదిగా, రాముని సేవకుడిగా, శక్తిస్వరూపుడిగా భక్తుల హృదయాలలో వెలుగొందుతున్న వాడు. అలాంటి ఆంజనేయునిపై స్వామివారి దర్శనం భక్తులకు అపూర్వ అనుభూతిని కలిగించింది.

సాయంత్రం జరిగిన గజవాహనసేవ తిరుమల బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక వైభవాన్ని తారాస్థాయికి తీసుకెళ్లింది. రాజసంగా, శోభాయమానంగా స్వామివారు గజవాహనంపై ఊరేగారు. గజవాహనసేవ ఐశ్వర్యానికి, పరమ శక్తికి, రాజాధిరాజుల తత్త్వానికి ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా దేశం నలుమూలల నుండి విచ్చేసిన కళాబృందాలు తమ ప్రదర్శనలతో భక్తులను ఆకట్టుకున్నాయి. కర్ణాటక, ఒడిస్సా, తమిళనాడు, తెలంగాణ, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులు గజేంద్రవైభవం, బంజారా నృత్యం, ఒడిస్సీ నృత్యం, భరతనాట్యం, మయూర నృత్యం, కోలాటం, గజేంద్రమోక్షం వంటి కళారూపాలను ప్రదర్శించారు. అష్టలక్ష్మి వైభవాన్ని చాటే నృత్యాలు భక్తుల్ని మంత్రముగ్ధులను చేశాయి. ప్రత్యేకంగా ఓయిలట్టం, డ్రమ్ము విన్యాసాలు, కీలుగుర్రాల ప్రదర్శనలు వేడుకకు మరింత శోభను చేకూర్చాయి.

ఈ రెండు వాహనసేవల్లో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళీకృష్ణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనడం, దేశవ్యాప్తంగా కళాకారులు కలిసివచ్చి శ్రీవారికి కళాపూజ సమర్పించడం ఈ బ్రహ్మోత్సవాలకు విశేష గౌరవాన్ని తీసుకురాగా, తిరుమల అష్టమూర్తి వైభవాన్ని మరింత ప్రబలంగా చాటింది.










# కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణాభివృద్ధి

**- 1 కోటి 94 లక్షల రూపాయల తో పీహెచ్సీకి భూమిపూజ చేసిన మంత్రి సవిత**

**- వైసీపీ నాయకులు గాలి కూతలు మానుకోండి**





పరిగి,: (ఎల్లో సింగం)

కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణాభివృద్ధి సాధ్యమని మంత్రి సవిత తెలిపారు. పరిగి మండలంలోని ఊటుకూరు గ్రామంలో 1కోటి 94 లక్షల రూపాయాల నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు స్థానిక అధికారులు నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత గారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆరోగ్యకేంద్రం భవనం లేకపోవడంతో పూర్తిస్థాయిలో వైద్యులు అందుబాటులో ఉన్నా దాదాపు 25వేల మంది ప్రజలు పీహెచ్సీ పరిధిలో ఉన్నారు. వీరికి అద్దె భవనాల్లో మందుల కొరతతో ఇబ్బందులు పడుతుండేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా మండల వ్యాప్తంగా రూ.5కోట్లతో 56 సీసీరోడ్ల పనులు పూర్తిచేశారు. 44గోకుల్ షెడ్లు, రూ.50లక్షలతో బీసీ హాస్టల్ మరమ్మతులు, సీఎం రిలీఫ్ ఫండ్ రూ.25 లక్షలు, రూ.10లక్షలుఅంగనవాడీలో తాగు నీటికోసం, విట్టాపల్లి వరకు రూ.కోటితో బీటీ రోడ్డు తిరుమలదేవరపల్లి నుంచి విట్టాపల్లి వరకు రూ.కోటితో బీటీ రోడ్డు పనులు పూర్తిచేశాం. తొందరలోనే మండల వ్యాప్త %శీ%గా శిక్షణ పొందిన 300 మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. శ్రీరంగరాజులపల్లి చిరకాల కోరిక అయిన పరిగి నుంచి శ్రీరంగరాజులపల్లివరకు రూ.3.50కోట్లతో రోడ్డు నిర్మాణానికి త్వరలో భూమిపూజ చేసామన్నారు. రూ.3 కోట్ల తో సబ్స్టేషన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. త్వరలో విద్యుత్ శాఖమంత్రితో కలిసి దీనిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి పనులు పూర్తిచేస్తామన్నారు.

# బోయ వాల్మీకి కులస్తులకు కళ్యాణ మండపం కు భూమి కేటాయించండి

**- సీత రామ లక్ష్మణ ఆంజనేయ దేవాలయ నిర్మాణానికి సహరించండి**

**- భజన మందిరానికి నిధులు కేటాయించండి**

**- మంత్రి సవితకు వినతి పత్రం అందజేసిన సోమందేపల్లి బోయ కులస్తులు**





పెనుకొండ : (ఎల్లో సింగం)

రామాయణం రచించిన బోయ వాల్మీకి మహర్షి ప్రపంచానికి సీతారాముల గురించి రామాయణంలో వివరించారని, అటువంటి మహర్షిని గుర్తించాలని అన్నారు బోయ వాల్మీకి కులస్తులు.., శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి సవితమ్మ ను కలిశారు .సోమందేపల్లి మండల బోయ వాల్మీకి కులస్తులు, సోమందేపల్లి మండల కేంద్రంలో తమ కులానికి ఒక ఎకరా భూమి కేటాయించాలని, ఆ భూమిలో సీతారాముడు లక్ష్మణ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి, భజన మందిరానికి, కమ్యూనిటీ భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని మంత్రి సవితకు వినతిపత్రం అందించారు, పెనుకొండ నియోజకవర్గం లో అత్యధిక ఓటు శాతం కలిగి ఉన్న బోయ వాల్మీకి కులస్తులను గుర్తించి, బోయ వాల్మీకి కులస్తుల అభివృద్ధికి దోహదపడాలన్నారు. వారి సమస్యలను మంత్రి విని సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యకు పరిష్కారం చూపుతానని త్వరలో సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖల మంత్రివర్యులు శ్రీమతి సవిత గారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, హిందూపురం పార్లమెంటు తెదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, సోమందేపల్లి మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడు ముష్టి కోవెల వెంకటేష్, మల్లీ హనుమంతు, సీనియర్ పాత్రికేయులు బోయ శ్రీనివాసులు, నరిగప్ప వెంకటేష్, గుడిపల్లి మాజీ సర్పంచ్ చలపతి, యూత్ నరసింహమూర్తి, మాజీ డీలర్ రామాంజనేయులు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.....

# అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం

**- వైద్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద పీట**

**- అక్టోబర్ 4న ఆటో డ్రైవర్లకు సహాయం**

**- కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**

అనారోగ్యం బారిన పడి వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం కావలి టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 47 మందికి రూ.30,50,513 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు 639 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.5,80,26,131 సహాయం అందించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో కావలి ముందంజలో ఉందని పేర్కొన్నారు. ఇప్పటివరకు 955 అప్లికేషన్లు అందగా, వాటిలో 639 మందికి నిధులు జమ చేశామని, మిగతా లబ్ధిదారులకు త్వరలోనే సహాయం అందజేస్తామని స్పష్టం చేశారు. వైద్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నారన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా పేదల కోసం సహాయం చేసేందుకు ముఖ్యమంత్రి ముందుకొస్తున్నారు. రోజూ సగటున 60 మంది రిలీఫ్ ఫండ్ కోసం మన వద్దకు వస్తున్నారని, ఎవ్వరినీ నిరాశపరచకూడదన్న దృఢ సంకల్పంతో సీఎం ముందుకు వెళ్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల వరకు బీమా సౌకర్యం లభిస్తుందని, ఇది ప్రజలకు గొప్ప ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఆయన తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఏ ఒక్కరు వైద్యానికి అప్పులపాలు కాకూడదు అన్నదే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అక్టోబర్ 4వ తేదీన ఆటో డ్రైవర్స్ సేవలో పథకం క్రింద ఆటో డ్రైవర్లకు సహాయం చేసే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలతో పాటు చిన్న వ్యాపార వర్గాలకూ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, కండ్లగుంట మధుబాబు నాయుడు, పోట్లూరి శ్రీనివాసులు, అల్లూరు మండల టీడీపీ అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు..



# అవినీతిని ఉపేక్షించేది లేదు

## జగనన్న లే అవుట్ ల అక్రమాలు పై నిగ్గు తేల్చి, క్రిమినల్ కేసులు పెడతా

- ప్రజలకు జవాబుదారీతనంగా ఉందాం
- పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం
- సుపరిపాలనే మా కూటమి ప్రభుత్వ ధ్యేయం
- సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తాం
- జీఎస్టీ తగ్గింపుతో ప్రజలపై భారం తగ్గుతుంది
- మన వస్తువులు మనమే కొందాం..
- మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారులు, కాంట్రాక్టర్ల పై మంత్రి సుభాష్ ఆగ్రహం







రామచంద్రపురం ఎల్లో సింగం

రామచంద్రపురం నియోజవర్గం వెల్ల గ్రామంలోని జగనన్న లేఔట్ ల పై వస్తున్న ఫిర్యాదులపై, జరిగిన అవినీతిపై విచారణ చేపట్టి, దోషులపై క్రిమినల్ కేసులు పెడతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం పురపాలక సంఘం చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 3 వ వార్డ్ జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాస్ జగనన్న లేఔట్ లో జరిగిన అవినీతి అక్రమాలపై సభలో మంత్రి కు ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో 509 మంది లబ్ధిదారులకు స్థలాలు కేటాయించారని, కేటాయింపుల్లో, రుణాల మంజూరులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. దీనికి సంబంధించి గృహ నిర్మాణ శాఖ డి ఈ సుంకర రాంబాబు గృహ నిర్మాణం పై సభకు వివరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఏ ఒక్క లబ్ధిదారులకి అన్యాయం జరిగినా చూస్తూ ఊరుకోబోనని, అవినీతి జరిగితే సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు వెనకాడేది లేదని హెచ్చరించారు. త్వరలోనే లబ్ధిదారులు కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి నిజా నిజాలు నిగ్గు తేలుస్తామన్నారు. రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా 14 మాసాల కూటమి ప్రభుత్వ హయాంలో సుమారు రూ.140 కోట్లు నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేసామన్నారు. మరో రూ.106 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ప్రతిపాదనల సిద్ధం చేశామన్నారు. మరో రూ.10 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని, పనులు వివిధ దశలలో ఉన్నాయన్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన ద్రాక్షారామం, కోటిపల్లిలో సుమారు రూ.4 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో భర్తలను కోల్పోయి దినస్థితిలో ఉన్న 130 మంది వితంతు మహిళలకు ఉపాధి కల్పన దిశగా కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధిలో అందరూ నియోజకవర్గంలో భర్తలను కోల్పోయి దినస్థితిలో ఉన్న 130 మంది వితంతు మహిళలకు ఉపాధి కల్పన దిశగా కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములై సహకరించాలని కోరారు. కక్ష సాధింపులకు తావు లేకుండా, పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందిస్తున్నామన్నారు. అలాగే రామచంద్రపురం, కాజులూరు, కె.గంగవరం మండలాల్లో సి ఎస్ ఆర్ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఇప్పటికే అత్యాధునిక అంబులెన్స్, త్రాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధిని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమ విషయంలో పార్టీలకు అతీతంగా ప్రభుత్వ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి దక్కేలా చూస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా, అలాగే ప్రోటోకాల్ పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ ధరలపై ప్రజల్లో, వ్యాపారుల్లో అవగాహన కలిగేలా ప్రభుత్వం సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. అక్టోబర్ 19 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, రాష్ట్రంలో 60 వేల సమావేశాలు నిర్వహించి, సుమారు 1.60 కోట్ల కుటుంబాలను కలవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మాదిరిగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అసిస్టెంట్ కమిషనర్ స్టేట్ జిఎస్టి పొన్నం సత్యనారాయణ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలను సమావేశంలో వివరించారు. చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, డిఇ శ్రీకాంత్, ఇతర అధికారులు, వార్డు కౌన్సిలర్లు పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వ హయాంలో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అంటూ పలువురు వైసీపీ కౌన్సిలర్లు సభలో పేర్కొనడం గమనార్హం.

# రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేస్తాం

- వాతావరణంలో క్లౌడ్ బరస్ట్ లాంటి మార్పులను పచ్చదనంతో అరికట్టవచ్చు
- పచ్చదనం, పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి
- ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఎమ్. సుగుణమ్మ

ప్రజల బాగస్వామ్యంతో రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేయనున్నట్లు గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఎమ్. సుగుణమ్మ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ నూతన డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నగరంలోని మురళీ ఫార్ట్యూన్ హోటల్ లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆ సంస్థ చైర్ పర్సన్ ఎమ్. సుగుణమ్మ మాట్లాడుతూ వాతావరణంలో సంభవిస్తున్న అకాల మార్పులను సరిచేయాలంటే రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ లు రెండూ కవలల పిల్లలుగా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు అహర్నిశలు పనిచేస్తున్నారన్నారని, వారు కల్పించిన అవకాశాలను అందిపుచ్చుకుని డైరెక్టర్లందరూ రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలందరి భాగస్వామ్యంతో రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించాలని, అప్పుడే వాతావరణంలో సంభవించే అసాధారణ మార్పులను అరికట్టవచ్చన్నారు. రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ మార్చేందుకు డైరెక్టర్లందరూ సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాలని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి రాజధానిని అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. స్వచ్ఛమైన గాలి పీల్చుకునే విధంగా గ్రీన్ కవర్ ను పెంచుతామన్నారు. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో ఉన్న ఖాళీ భూముల్లో ఉద్యానవనాలు ఏర్పాటుకు ప్రణాళిక కోసం ఈ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వాతావరణంలో క్లౌడ్ బరస్ట్ లాంటి అకాల మార్పుల వల్ల కురుస్తున్న వర్షాలను పచ్చదనంతో అరికట్టవచ్చు అని అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చెత్త తొలగించిన ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ పచ్చదనాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిందని, ఒకవైపు ఆ చెత్తను తొలగిస్తూనే మరో వైపు రోజువారీ వచ్చే చెత్తను తొలగించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వం పై ఏర్పడిందన్నారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీ తీసుకొస్తున్నామని దీని ద్వారా రీసైక్లింగ్ పార్కులు తీసుకొస్తున్నామన్నారు. స్వర్ణాంధ్ర పార్క్ లు అనే నమూనా రాష్ట్రమంతటా అమలు చేయడానికి ప్రతిపాదించిన ఒక దార్శనిక నమూనా ప్రాజెక్ట్ అని అన్నారు. ఈ పార్కులు వ్యర్థాలను తగ్గించడం, పునరుత్పాదక శక్తి జీవ వైవిధ్య పరిరక్షణ, ప్రజా భాగస్వామ్యం అనే లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయని చెప్పారు. స్థిరమైన పట్టణ అభివృద్ధికి ఆదర్శప్రాయమైన ప్రదేశాలుగా ఇవి మారుతాయన్నారు. ఆరోగ్యాంధ్ర సాధించాలంటే స్వచ్ఛతలో మనందరం సమిష్టిగా ముందుకు వెళ్లాలని తెలిపారు.రీసైక్లింగ్ పార్కులు తీసుకొస్తున్నామన్నారు. స్వర్ణాంధ్ర పార్క్ లు అనే నమూనా రాష్ట్రమంతటా అమలు చేయడానికి




ప్రతిపాదించిన ఒక దార్శనిక నమూనా ప్రాజెక్ట్ అని అన్నారు. ఈ పార్కులు వ్యర్థాలను తగ్గించడం, పునరుత్పాదక శక్తి జీవ వైవిధ్య పరిరక్షణ, ప్రజా భాగస్వామ్యం అనే లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయని చెప్పారు. స్థిరమైన పట్టణ అభివృద్ధికి ఆదర్శప్రాయమైన ప్రదేశాలుగా ఇవి మారుతాయన్నారు. ఆరోగ్యాంధ్ర సాధించాలంటే స్వచ్ఛతలో మనందరం సమిష్టిగా ముందుకు వెళ్లాలని తెలిపారు. గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్స్ అందరూ సమిష్టిగా పచ్చదనంపై అవగాహనకు క్షేత్ర స్థాయి పర్యటనతోపాటు ఇతర రాష్ట్రాల్లో పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంకేవీ శ్రీనివాసులు మాట్లాడుతూ 2015 లో ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ను కంపెనీస్ యాక్ట్ కింద చైర్మన్ మరియు డైరెక్టర్స్ తో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ పర్యవేక్షణలో గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ఖాళీ ప్రదేశాల్లో పచ్చదనాన్ని పెంపొందించటంతోపాటు పార్కుల అభివృద్ధికి ఒక బృహత్తర ప్రణాళికలను ఈ సంస్థ రూపొందిస్తుందన్నారు. పార్కులు ఎలా ఉండాలి అవి ప్రజలకు ఎలా ఉపయోగపడతున్నాయో, ఏ మొక్క ఎప్పుడు ఎక్కడ వేయాలి అనే పరిస్థితులను అంచనా వేస్తుందన్నారు. రాష్ట్రంలో పార్కుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సాంకేతికతను, ప్లానింగ్ ను అందిస్తుందని సీఈవో ఎంకేవీ శ్రీనివాసులు తెలియజేశారు. ముందుగా స్వాగతోపన్యాసం చేసిన ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ యూ. సుధ మాట్లాడుతూ రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించటానికి అందరం సమిష్టిగా కృషి చేస్తామన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఎం. సుగుణమ్మ డైరెక్టర్లు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఉద్యోగులు, డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన వారి బంధువులు పాల్గొన్నారు.

# శ్రీవారి గరుడ వాహన సేవ విజయవంత నిర్వహణపై సీఎం చంద్రబాబు అభినందనలు



తిరుమల,సెప్టెంబర్ 29,(ఎల్లో సింగం)
అత్యంత విశిష్టమైన తిరుమల శ్రీవారి గరుడ వాహన సేవను అద్భుతంగా నిర్వహించినందుకు టీటీడీ, జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అభినందించారు.తన అధికారిక X, ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ల ద్వారా స్పందించిన ముఖ్యమంత్రివర్యులు, ఈ పవిత్ర గరుడ వాహన సేవలో పాల్గొనేందుకు దేశ విదేశాల నుండి తరలివచ్చిన 3 లక్షల మందికిపైగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి వారికి అపూర్వమైన అనుభూతిని అందించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిన టీటీడీ పాలకమండలి, దేవస్థానం అధికారులు, ఉద్యోగులు, శ్రీవారి సేవకులు, జిల్లా అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.అలాగే, తిరుమల కొండ పవిత్రతను కాపాడుతూ బ్రహ్మోత్సవాల్లో భక్తి పరవశంతో పాల్గొని తరించిన భక్త కోటికి ధన్యవాదాలు తెలిపారు.

## జీఎస్టీ సంస్కరణలను వివరించిన ప్రభుత్వ విప్..



పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం జియ్యమ్మవలస మండలం డంగభద్ర గ్రామంలో సోమవారం నాడు ప్రజలకు, వ్యాపారస్తులకు జీఎస్టీ సంస్కరణలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే శ్రీమతి తోయక జగదీశ్వరి గారు వివరించారు. సమాజంలో అన్ని రంగాల వారికి జీఎస్టీ సంస్కరణల వలన ఉపయోగకరంగా ఉందని వివరించారు. జిఎస్టి సంస్కరణలతో వ్యాపార సమూహాలకు అందే ప్రోత్సాహంతో అమ్మకాలు పెరిగి వ్యాపార అభివృద్ధి జరుగుతుందని అన్నారు. జీఎస్టీ కి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు, వ్యాపారస్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు డొంకాడ రామకృష్ణ, దత్తి లక్ష్మణరావు, పువ్వల లావణ్య, జోగి భుజంగరావు, దాసరి రామారావు, మరడన తవిటినాయుడు, సుమన్, నారాయణ స్వామి, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు వెన్నుదన్నుగా నిలిచింది కూటమి ప్రభుత్వమే

- రైతులకు సంవృద్ధిగా యూరియా పంపిణి
- కూటమి ప్రభుత్వం పై వైసీపీ అసత్య ప్రచారాలు
- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి





గిద్దలూరు(ఎల్లో సింగం)
రైతుల పై మాజీ సీఎం జగన్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారని గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గారు వ్యాఖ్యానించారు. గిద్దలూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో సొసైటీ బ్యాంక్ ఆధ్వర్యంలో సబ్సిడీ పై ప్రభుత్వం అందించే డిఏపి, యూరియా పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారు పాల్గొని రైతులకు యూరియా, డిఏపీ లను అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనవసరంగా కూటమి ప్రభుత్వం పై బురద జల్లుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ పాలనలో రైతులకు ఏమి మేలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాలన చేస్తూ, వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. రూ. 2740 విలువ గల డీఏపీని సబ్సిడీ పై రూ. 1350 లకు, రూ. 2150 విలువ కలిగిన యూరియాను రూ. 266 లకే అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మాజీ సీఎం జగన్ అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలతో పాటు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమన్నారు. రైతులకు వెన్నుపోటు పొడిచిన వైసీపీ పాలకులు నేడు కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వైసీపీ చేస్తున్న నీచ రాజకీయాలను రాష్ట్ర ప్రజలు సహించరని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, రామాపురం సొసైటీ బ్యాంక్ చైర్మన్ భవనం పుల్లారెడ్డి, దుంపా రమణారెడ్డి, మరియు పట్టణ నాయకులు, అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## కళింగ వైశ్య అధ్యక్షులుగా కలివరపు మధు ఏకగ్రీవ ఎన్నిక

- గౌరవ అధ్యక్షులుగా శాసనపురి మహేశ్వరరావు
- గౌరవార్ధంగా ఎమ్మెల్యేని కలిసిన కళింగ వైశ్య యూనియన్ నాయకులు
- ఐక్యమత్యంగా పనిచేసి జాతి ప్రయోజనాలను కాపాడాలని కొనియాడిన ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం(ఎల్లో సింగం)
పాతపట్నం కలింగవైశ్య సంక్షేమ సంఘ అధ్యక్షులుగా కలివరపు మధుసూదన రావు గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అలాగే గౌరవ అధ్యక్షులుగా శాసనపురి మహేశ్వరావు గారు వ్యవహరిస్తారని కళింగ వైశ్య నాయకులు తెలియజేశారు నూతన కమిటీ తో సహా పలువురు నాయకులు ఈరోజు పాతపట్నం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీ మామిడి గోవిందరావు గారిని ఎమ్మెల్యే కార్యాలయంలో గౌరవార్ధంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా నూతన అధ్యక్షులను,కమిటీని సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే గారు జాతి ప్రయోజనాల కోసం ఐకమత్యంగా పనిచేయాలన్నారు అలాగే నా తరపున కళింగ వైశ్య సంఘానికి పూర్తి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియజేశారు కార్యక్రమంలో యరుకోల కృష్ణారావు,పూర్వపు అధ్యక్షులు శాసనపురి మధుబాబు,దేవరశెట్టి వెంకటరమణ,మోనంగి రాజు,కోరాడ మురళి తదితర కళింగ వైశ్య నాయకులు పాల్గొన్నారు

## వాలీబాల్ ఆటగాడికి ప్రమాదం

-చికిత్స పై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

-కృతజ్ఞతలు తెలిపిన సీనియర్ ఆటగాడు గౌస్



అనంతపురం (ఎల్లో సింగం)
అనంతపురం నగరంలోని నీలం సంజీవరెడ్డి స్టేడియంలో వాలీబాల్ ఆడుతూ ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు.... కాలి మడమ దగ్గర విపరీతమైన వాపు రావడంతో నడవడానికి కూడా వీలు లేని పరిస్థితిలో ఆ ఆటగాడు ఉన్నాడు... ఉదయం 6 గంటల సమయం... డాక్టర్లు ఎవరు క్లినిక్ లలో అందుబాటులో ఉండరు... దీంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తోటి క్రీడాకారులు నిర్ణయించారు... సీనియర్ క్రీడాకారుడు ఆజాద్ నగర్ గౌస్ ఎమ్మెల్యే దగ్గుపాటి కి ఫోన్ చేసి పరిస్థితి వివరించారు... అదీకాక కానిస్టేబుల్ పరీక్షలు ఉత్తీర్ణుడయ్యాడు... త్వరలో ట్రైనింగ్ వెళ్లవలసి ఉంటుందని ఎమ్మెల్యేకు తెలిపారు... స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి....గౌస్ అన్న... ఆ పిల్లవాడిని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లండి... నేను సూపరిండెంట్ కు ఫోన్ చేస్తాను అని తెలిపాడు... ఆసుపత్రికి వెళ్లిన వెంటనే ఏవో మల్లికార్జున్ రెడ్డి సార్ వైద్యులతో %ఇతీఝఎ%... వైద్య పరీక్షలు చేయించాడు... ఆ పిల్లవాడిని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లండి... నేను సూపరిండెంట్ కు ఫోన్ చేస్తాను అని తెలిపాడు... ఆసుపత్రికి వెళ్లిన వెంటనే ఏవో మల్లికార్జున్ రెడ్డి సార్ వైద్యులతో %ఇతీఝఎ%... వైద్య పరీక్షలు చేయించాడు...చికిత్స చేసిన డాక్టర్ మాట్లాడుతూ ఎముక ఏమి విరగలేదని... మూడు వారాలు పూర్తిగా బెడ్ రెస్ట్ తీసుకుంటే చాలని తెలిపారు... ఎమ్మెల్యే స్పందించిన తీరుపై సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు మహమ్మద్ గౌస్... కర్ణాటక చిన్న హర్షం వ్యక్తం చేశారు..

## అంబేద్కర్ గురుకులాల వంట సిబ్బందికి అవగాహన కార్యక్రమం




విజయవాడ, (ఎల్లో సింగం)
ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ (%ూ్వూాఔ=జు×ూ%) పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థల్లో వంట సిబ్బందికి ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని స్థానిక జేడ్ సూట్స్‌హోటల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ యాజమాన్యం, టాటా ట్రస్ట్ మరియు విజయవాహిని చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాళ్లు, కేర్‌టేకర్లు హాజరై పాల్గొన్నారు.

# టిటిడి తరఫున కొల్హాపూర్ మహాలక్ష్మీ అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

## - బోర్డు ఛైర్మన్ బి.ఆర్ నాయుడుతో కలిసి పట్టు వస్త్రాలు సమర్పించిన వేమిరెడ్డి దంపతులు

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో వెలిసిన శ్రీ మహాలక్ష్మీ అంబాబాయ్ అమ్మవారికి సారె, పట్టు వస్త్రాలు సమర్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. సోమవారం టిటిడి బోర్డు ఛైర్మన్ బి.ఆర్ నాయుడు సారథ్యంలో ఇతర బోర్డు మెంబర్లు, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు పార్లమెంటు కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు పార్లమెంటుసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గార్లు కొల్హాపూర్ వెళ్లి అమ్మవారిని దర్శించుకుని పట్టువస్త్రాలను, సారెను సమర్పించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న టిటిడి బోర్డు సభ్యులకు ఆలయ






అధికారులు, సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న వారు.. టిటిడి తరపున తీసుకువచ్చిన టిటిడి తరపున తీసుకువచ్చిన పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను , ఇతర సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## ఎంపీ వద్దిరాజు ఖమ్మంలో బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు





ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మంలో సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ సందర్భంగా పలు చోట్ల జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఖమ్మం తెలంగాణ భవన్,47వ, 48డివిజన్లలో జరిగిన బతుకమ్మ సంబురాలలో ఎంపీ రవిచంద్ర పాల్గొని ఆడి పాడారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మహిళలకు బతుకమ్మ, ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రతో కలిసి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షులు తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, పలువురు కందాళ ఉపేందర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు గుండాల కృష్ణ,తోట రామారావు,మాటేటి నాగేశ్వరరావు,మాటేటి కిరణ్,కార్పోరేటర్లు తోట గోవిదమ్మ,మాటేటి అరుణ తదితర ప్రముఖులు ప్రముఖులు పాల్గొన్నారు.ఆ తర్వాత కుర్మా సంఘం నాయకుల ఆహ్వానం మేరకు ఎంపీ వద్దిరాజు బీరప్ప స్వామి ఆలయాన్ని సందర్శించారు.

## ఘనంగా పొల్లలో కుంకుమ పూజ



సీతంపేట సెప్టెంబర్29(ఎల్లోసింగం)

ఆంధ్రా వనవాసి కళ్యాణాశ్రమం ఈశ్వర్ జీ ఆధ్వర్యంలో సోమవారం పొల్ల గ్రామంలో కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా శివరామకృష్ణ జి క్షేత్ర సంఘటనా మంత్రి...పాల్గొని కళ్యాణాశ్రమం గిరిజనులు కోసం ఆద్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తోంది అనే అంశాలపై తెలియజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆద్యాత్మిక భావాలు గిరిజన సాంప్రదాయాలు ఆచారాలు గిరిజను పూజించి దెవాతలు వాటి యొక్క ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించారు.అలాగే సంవత్సరం లో గిరిజనులు ఎన్ని పండుగలు జరుపుకుంటారు అనేది తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు కూరంగి రామినాయుడు మండంగి ప్రకాశం జిల్లా సంఘటన మంత్రి సన్యాసి ఆనంద్ శ్రద్ధా జాగరణ సహ సహాయ మంత్రిస్థానికులు యం అనిల్, ఎన్ కోటి పొల్ల గ్రామానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన ....

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

దత్తిరాజేరు మండలంలోని దత్తి గ్రామంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన కోసం ఏర్పాట్లను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్ రామసుందర్ రెడ్డి, ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ తో కలిసి సోమవారం పరిశీలించారు.హెలిపాడ్ నుంచి ప్రజారాజ్యం వేదిక వద్దకు,పింఛను దారులు గృహాల వద్దకు ముఖ్యమంత్రి వెళ్లే మార్గాన్ని పరిశీలించారు.వాహనాల పార్కింగ్ , రాజకీయ ప్రతినిధుల సమావేశానికి ఏర్పాటు చేసిన హాల్ ను, ముఖ్యమంత్రి విశ్రాంతి కోసం ఏర్పాటు చేస్తున్న గ్రీన్ రూమ్ ను తనిఖీ చేశారు.ముఖ్యమంత్రి చేతుల మీదుగా పింఛను అందుకోనున్న లబ్ధిదారుల గృహాలను తనిఖీ చేశారు.ముఖ్యమంత్రి సెక్యూరిటీ సిబ్బంది కూడా హాజరై ప్రోటోకాల్స్ ను, పాటించవలసిన నిబంధనలను వివరించారు.అనంతరం అధికారులతో మంత్రి



సమీక్షించారు.ఈ కార్యక్రమంలో జెసి సేతు మాధవన్, అదనపు ఎస్పీ సౌమ్యలత తదితరులు పాల్గొన్నారు..

## ఈ రోడ్డు బాగుపడేది ఎప్పుడో అయోమయంలో వాహనదారులు



ముదినేపల్లిఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

ప్రమాదపు అంచున వాహనదారులు గుంతలమయంగా వడాలి ప్రధాన రహదారి నిత్యం వేలాది వాహనాల రాకపోకలు జరిగే ప్రధాన రహదారి మధ్యలో గుంతలు ఏర్పడడంతో ప్రమాదకరంగా మారింది. ముదినేపల్లి-బంటుమిల్లి వెళ్ళు ప్రధాన రహదారి వడాలి సమీపంలో ఈ పరిస్థితి నెలకొంది. ఇటీవల ఆర్ అండ్ బి అధికారులు గుంతల్లో ప్లైయాష్ వేసి పూడ్చారు. వాహనాల రాకపోకల్లో ఈ ప్లేయాష్ పూర్తిగా తొలగిపోయి గుంతలు యధాస్థితికి వచ్చాయి. రాత్రి వేళల్లో ఈ రహదారిపై వెళ్లే వాహనదారులకు గుంతలు కనబడక పల్టీలు కొడుతున్నాయి. ఆదమరిచి వెళ్తే ప్రమాదం తథ్యం. ఆర్ అండ్ బి అధికారులు ఈ గుంతలు పూడ్చే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు , స్థానికులు కోరుతున్నారు.

# ఐటిడిఏ ప్రజా గ్రీవెన్స్ కు23 వినతులు

సీతంపేట, సెప్టెంబర్29(ఎల్లో సింగం)

ఐటీడీఏఎస్ ఆర్యంకరన్నమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ లో 23 వినతలువచ్చినట్లు అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి జి. చిన్న బాబుతెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాగ్రీవెన్స్ వచ్చిన వినతలు సంబంధిత అధికారులు వాటిని పరిష్కరించడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈకార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్రమాదేవి, ప్రాజెక్ట్ ఉద్యానవనల అధికారి వెంకట గణేష్.పశు సంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసరావు, ఐటీడీఏ ఉపవిద్యాశాఖ అధికారి జి. రామ్ మోహన్ రావు. వివిధశాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు.



# అమ్మవారి ఆశీస్సులు ప్రజల సుఖశాంతులకు, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలి

## ఎంపీ కేశినేని శివనాథ్

- మూల నక్షత్రం సందర్భంగా కుటుంబ సమేతంగా దుర్గమ్మను దర్శించిన ఎంపీ
- దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎంపీ దంపతులు

ఇంద్రకీలాద్రి,ఎల్లో సింగం

విజయవాడ: విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. దసరా ఉత్సవాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన మూలా నక్షత్రం సందర్భంగా సోమవారం ఉదయం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎంపీ కేశినేని శివనాథ్ దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు సతీమణి జానకిలక్ష్మి, తనయుడు వెంకట్ పాల్గొన్నారు. సరస్వతీ దేవి అలంకారంలో కొలువైన అమ్మవారిని ఎంపీ కుటుంబ సమేతంగా దర్శించుకుని, రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆరోగ్యకరమైన జీవనం, సుభిక్షాభివృద్ధి కోసం ప్రార్థించారు. దర్శనం అనంతరం వేదపండితులు ప్రత్యేక వేదాశీర్వచనాలు అందించి, ఎంపీ దంపతులకు అమ్మవారి ప్రసాదం మరియు చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మూలా నక్షత్రం రోజున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం తనకు రెండోసారి లభించడం అదృష్టంగా భావిస్తున్నానని, అమ్మవారి కరుణ, అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నాను. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆరోగ్యంతో జీవించాలి. మన రాష్ట్రం, మన దేశం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని నేను మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను" అని తెలిపారు




## మూలా నక్షత్రం రోజు దర్శనం- జ్ఞాన సంపదకు మార్గం

- భక్తజన పరవశం
- అర్ధరాత్రి నుంచే భక్తులతో నిండిపోయిన ఆలయ పరిసర ప్రాంతాలు
-భక్తులను క్రమపద్ధతిలో దర్శనానికి పంపేందుకు కృషి చేస్తున్న అధికారి యంత్రాంగం

ఇంద్రకీలాద్రి, ఎల్లో సింగం

మూలా నక్షత్రం అందుకే ఈ రోజు కనకదుర్గా దేవి.. సరస్వతీ దేవీ మాత రూపంలో దర్శనం ఇస్తున్నారు.అమ్మలగన్న ముగ్గురమ్మల మూలపుటమ్మ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ ఈ రోజు భక్తులకు సరస్వతి దేవి రూపంలో దర్శనమిస్తున్నారు. నవరాత్రులలో ఎంతో ప్రాశస్త్యం కలిగిన మూలా నక్షత్రం నవరాత్రులలో ఎంతో ప్రాశస్త్యం కలిగిన మూలానక్షత్రంరోజైనఅమ్మవారు సరస్వతిదేవిగా భక్తులకు దర్శనమిస్తూ విద్యాబుద్ధులు ప్రసాదిస్తుంది. మూలా నక్షత్రం అనగా జగన్మాత జన్మనక్షత్రం.. అందుకే ఈరోజు ఎంతో ప్రాశస్త్యం కలిగిన రోజుగా భావిస్తారు. దీంతో ఇంద్రకీలాద్రి భక్తులతో అర్ధరాత్రి నుండే కిటకిటలాడుతోంది. సరస్వతి దేవిని దర్శించుకుని పూజలు చేస్తే.. విద్యాబుద్ధులు, చక్కని తెలివితేటలను ప్రసాదిస్తుంది. మూలా నక్షత్రం శ్రీఅమ్మవారి జన్మనక్షత్రం.. మహాకాళి, మహాలక్ష్మీ, మహాసరస్వతిగా శక్తిస్వరూపాలతో దుష్ట సంహారం చేసిన శ్రీదుర్గాదేవికీ శరన్నవరాత్రి ఉత్సవాలలో మూలా నక్షత్రం రోజున వాగ్దేవతామూర్తి అయిన సరస్వతీ అవతారంలో అలంకరించబడుతుంది. మూలానక్షత్రం నుంచి విజయదశమి వరకు విశేష పుణ్య దినాలుగా భావించి శ్రీ దుర్గమ్మను ఆరాధిస్తారు. భక్తజనుల అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞానజ్యోతిని వెలిగించే జ్ఞానప్రదాయిని శ్రీసరస్వతీదేవి. శ్రీ సరస్వతీదేవి దర్శనం అఖిల విద్యాభ్యుదయ ప్రదాయకం



## APEWIDC డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం



కుంచనపల్లి ఎల్లో సింగం

కుంచనపల్లి SR. కన్వెన్షన్ హాల్ నందు,ఆంధ్రరాష్ట్ర ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సోదరి శ్రీమతి చీకటి సువాసిని గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ. సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, కాశీ విశ్వేశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యురాలు శ్రీమతి గులివిందల లీలావతి గారు, కెల్లేపల్లి ఉషరాణి గారు.సరోజ గారు,రేణుక గారు. టీడీపి సీనియర్ నాయకులు సాంబశివరావు గారు పాల్గొన్నారు.

## సీతంపేటలో అన్న క్యాంటీన్‌కు శంకుస్థాపన

### ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



సీతంపేటసెప్టెంబర్29(ఎల్లోసింగం)

సీతంపేట మండలకేంద్రంలో అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి సోమవారం పాలకొండ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ శంకుస్థాపన చేశారు. స్థానిక మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతంపేట మండలకేంద్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం సీతంపేట అన్నక్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుందన్నారు. గిరిజనులకు మరియు వైద్యం కోసం వచ్చే ప్రజలుసౌకర్యార్థంప్రభుత్వం రూ. 61.00లక్షలు అన్నక్యాంటీన్ ఏర్పాటు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరామన్నారు. సీతంపేట కు అన్న క్యాంటీన్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యావాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ నిమ్మల నిబ్రహ్మ ఐటిడిపి కో ఆర్డినేటర్ హిమరక పవన్ జనసేన మండల అధ్యక్షులు మండంగి విశ్వనాధం ట్రైబల్ అడ్వైజర్ సవర మాలయ్య హెచ్ ప్రసాద్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెంగాళమ్మ ఆలయం లో చండీయాగం



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఎల్లో సింగం

శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము నందు శరన్నవరాత్రులు సందర్భముగా 8 వ రోజు సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీమతి బి. ప్రసన్నలక్ష్మీ పర్యవేక్షణలో శ్రీ అమ్మవారికి వేద పండితులచే అత్యంత వైభవముగా చండీయాగం నిర్వహించుట జరిగినది. ఉభయకర్తలుగా శ్రీ దువ్వూరు హరి ప్రసాద రెడ్డి- శ్రీమతి జ్యోతి దంపతులు నెల్లూరు వారు వ్యవహరించినారు.

## సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్



నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్

పట్టణం లో ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య సౌజన్యంతో నవ నందిగామ కార్యక్రమంలో భాగంగా నందిగామ పురపాలక సంఘ నిధులతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక కూటమినేతలతో కలసి సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి

## మునెయ్య మృత దేహానికి నివాళులు అర్పించిన విజయ శ్రీ

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఎల్లో సింగం

సూళ్లూరుపేట మండలం నాదెండ్ల వారి కండ్రిగ గ్రామపంచాయతీ నందు తెలుగుదేశం పార్టీ నాయకులు, రాయి మునెయ్య మరణించడం జరిగింది, ఆయన గత ఎంతో కాలంగా తెలుగుదేశం పార్టీకి ఆయన ఆతీతమైన సేవలు అందించి ఉన్నారు ఇటీవల కాలం ఆయనకు ఆరోగ్యం సరిగాలేక మృతి చెందడం తో వారి మృత దేహానికి సూళ్లూరుపేట నియోజక వర్గం శాసన సభ్యులు డాక్టర్ నెలవల విజయ శ్రీ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది.కార్యక్రమంలో తనయాలీ విజయ్ బుజ్జయ్య తదితర పార్టీ నాయకులు హాజరు కావడం జరిగినది.



# ముందస్తు జాగ్రత్తలతోనే గుండె జబ్బు లు నియంత్రణ....

## హృద్రోగ సమస్యలపై అవగాహన అవసరం

### జనరల్ ఫిజిషియన్ డాక్టర్ అభినయ్






బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:–
ముందస్తు జాగ్రత్తలతోనే గుండె సంబంధిత వ్యాధులను నియంత్రణ చేయవచ్చునని అందుకు హృద్రోగ సమస్యలపై అవగాహన అవసరమని ప్రముఖ జనర ల్ ఫిజిషియన్ ఎన్ అర్ ఐ హాస్పిటల్ రెసిడెంట్ వైద్యులు డాక్టర్ అభినయ్ అన్నారు.సోమవారం ప్రపంచ హృదయ దినోత్సవ నేపథ్యంలో కారుణ్య ఫౌండే షన్, రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గుండె సంబంధిత జబ్బులు తీసుకోవలసిన జాగర్తలపై సామాజిక అవగాహన మరియు ర్యాలీ నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అభినయ్ మాట్లాడుతూ చిన్న వయసు కలవారు కూడా గుండె జబ్బులు బారిన పడి ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు.వయస్సుతో సంభందం లేకుండా గుండె జబ్బులు బారి న పడుతున్నారని అన్నారు. క్రమబద్ధ మైన జీవలశైలి లేకపోవటం,అధిక వత్తి డికి గురికావడం గుండె జబ్బులు బారి న పడుతున్నారని అన్నారు.ఆహారపు అలవాట్లు,ధూమపానం,మద్యం,శారీర క శ్రమ లేకపోవటం,వీటికి తోడు ఊబకాయం, మధుమేహం,బీపీ ల బారిన పడటం కూడా గుండె జబ్బులు మరణాలు సంభవిస్తున్నాయన్నారు.వితిబారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. గుండె జబ్బులు మరణాలు సంభవిస్తున్నాయన్నారు.వితిబారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఛాతి బరువులేక నొప్పి,శ్వాస అందకపోవటం,చెమట పట్టటం,తలతిరగటం ఎడమ చేతికి లేక యెడమ వైపు వెనుక భాగానికి గొంతు భాగానికి నొప్పి పాకిన ట్లు అనిపిస్తే దాన్ని గుండె నొప్పిగానే భా వించి సమీప డాక్టర్ వద్దకు వెళ్లాలని సూచించారు. అశ్రద్ధ చేస్తే ప్రాణం పోతుందని అన్నారు.యూపీ హెచ్ కేంద్రం డాక్టర్ సాయికుమార్ మాట్లాడుతూ గుండె పోటును, నాళాల్లో కొవ్వు పేరుకుపోవటం,భవిష్యత్ లో గుండె పోటు వస్తుందో రాదో ముందస్తుగానే గుర్తించే పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు.ప్రతి 6 నెలలకు ఒకసారి ఈసీజీ ప్రతి రెండు సంవత్సరాలకు కార్డియాక్ సిటీ స్కాన్ తీసుకోవాలని తద్వారా కారోనరీ కాల్షియం స్కోర్ తెలుస్తుందని తద్వారా గుండె పోటును ముందుగానే గుర్తుంచి నియంత్రణ చేయవచ్చునని అన్నారు. అనంతరం కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ క్రమబద్ధ జీవన విధానం, వ్యాయామం,నడక ఒత్తిడి కి దూరంగా ఉంటే గుండె జబ్బు లు బెడద ఉండదని గుండె భద్రంగా ఉంటుందని అన్నారు. అనంతరం హాజరైన వారందరికీ పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కారుణ్య ,రో టరీ సభ్యులు ఎన్ అర్ ఐ సీఈఓ సింద్రీ శ్రీనివాసన్ , కె రామకృష్ణ,ఏ చిన్నారావు, సోమేశ్వరరావు, వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## పి 4 ప్రోగ్రాంలో భాగంగా ముప్పాళ్ళ పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందేలా చేసిన ముఖ్యమంత్రి అభినందన ఎలువ

చందర్లపాడు ఎల్లో సింగం రిపోర్టార్
మండలం లో ముప్పాళ్ళ గ్రామం ఇచ్చిన మాట నిలపెట్టుకున్న కూటమి ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ముఖ్యంగా ఎస్సీ సామాజిక వర్గాన్ని ఆలోచించి లిఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నియులు శ్రీ నారా చంద్రబాబునాయుడు లి ఏర్పాటు చేసినటువంటి పి 4 కార్యక్రమం ప్రభుత్వం తీసుకున్న ఆలోచన చాలా గొప్పది. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో ది. 5. 4. 2025 న డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మా ముప్పాళ్ళ గ్రామానికి వచ్చి ఆ యొక్క కార్యక్రమంలో వెనుకబడిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన లికోండ్రు వెంకట్రావమ్మ వై/అఫ్ వేంకటేశ్వరావు కుటుంబం ని బంగారు కుటుంబముగా వారి మార్గ దర్శకులుగా సెంటిని బెవరెజ్ లిమిటెడ్ యాజమాన్యం వారు ఎంచుకోవడం జరిగింది. అలాగే వారికి జీవనోపాధి కోసం ఆటో ఒకటి కుట్టు మిషను అలాగే నివసించడానికి 3 సెంట్లు స్థలం మరియు ఇల్లు కట్టించటం వాగ్దానం చేశారు. దానిలో భాగంగా ఈ రోజున 29.09.2025 తేదిన ముప్పాళ్ళ గ్రామంలో భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పి ఏ సి ఎస్ సొసైటీ అధ్యక్షులు నల్లాని రవి ఉప సర్పంచ్ నల్లాని రవి బాబు



గ్రామ సెక్రెటరీ సాయిరాం గ్రామ అధ్యక్షులు రావూరి కొండలు 10 వ వార్డ్ మెంబర్ నల్లాని శ్రీనివాస్ అలాగే ఎస్సీ తెలుగు యువత నెంబర్ కోండ్రు ప్రభాకర్ కొండ్రు రమేష్ బాబు కాలేజీ లెక్చలర్ పంది వసంత్ పంది వెంకటరావు మరీ ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ టైగర్ తంగిరాల సౌమ్య వారికి సీఎం చంద్రబాబు నాయుడు వారి కి సెంటిని బెవరెజ్ యాజమాన్యం వారికి బంగారు కుటుంబం తరఫున ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాము .

## పోలీసుల వేధింపులు తాళలేక గిరిజనుడు భానోత్ రవి ఆత్మహత్యయత్నం

### ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మధు,మాజీ మంత్రి సత్యవతి,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర,కందాళ, చంద్రావతి తదితర ప్రముఖులు బానోత్ రవికి పరామర్శ

ఖమ్మం జిల్లా ఎల్లో సింగం
అధికార పార్టీ నాయకులు,వారి ప్రోద్భలంతో పోలీసుల వేధింపులకు తాళలేక గిరిజనుడు, బీఆర్ఎస్ నాయకుడు బానోత్ రవి ఆత్మహత్యకు ప్రయత్నించారు.ఖమ్మం జిల్లా పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం తిరుమలాయిపాలెం మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రవి సోమవారం సాయంత్రం పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ఒడిగట్టడంతో గమనించిన స్థానికులు ఆయన్ను ఆస్పత్రికి తరలించారు.సమాచారం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి,బానోత్ చంద్రావతిలు హుటాహుటిన ఖమ్మంలోని ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి చేరుకుని రవిని పరామర్శించారు.కాంగ్రెస్ నాయకులు, పోలీసుల అరాచకత్వాన్ని వారు తీవ్రంగా ఖండించారు.అక్రమాలు,అరాచకాలు, దౌర్జన్యాలు, వేధింపులకు వెంటనే స్వస్తి పలకాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో ఘోర పరాజయం తప్పదని హెచ్చరించారు.తమతో పాటు, బీఆర్ఎస్ కొండంత అండగా ఉంటుందని బాధితుడు రవి,ఆయన కుటుంబ సభ్యులకు రవిచంద్ర,మధు,సత్యవతి ,వెంకటవీరయ్య, ఉపేందర్ రెడ్డిలు భరోసానిచ్చారు.రవికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా డాక్టర్లను వారు కోరారు.





## జీఎస్టీ సంస్కరణ పేద మధ్యతరగతి వారికి వరం

### మండల అధ్యక్షులు గోళ్ల చంటిబాబు





దేవీపట్నం సెప్టెంబర్ 29 (ఎల్లో సింగం ప్రతినిధి):
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి విజయ్ భాస్కర్ ఆదేశాల మేరకు జిఎస్టి చార్జీల మీద తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో ఇందుకూరుపేట గ్రామం లో కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ళచంటిబాబు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం సామాన్యులకు అందరికీ రేట్లు అందుబాటులో ఉండేలా జిఎస్టి తగ్గించి ప్రజలకు న్యాయం చేసిందని ఎన్డీఏ ప్రభుత్వం, జీఎస్టీ తగ్గించడం వల్ల 380 నిత్యవసర వస్తువులు రేట్లు తగ్గుతున్నాయి ప్రతి వస్తువుల మీద కూడా రేట్లు తగ్గి ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయని తెలియజేయడం జరిగింది,వ్యాపారస్తు లా వ్యాపారం పెరుగుతుందని కూడా తెలియజేయడం జరిగింది అదేవిధంగాతెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలోనే సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరిగిందని తెలియజేశారు స్త్రీ శక్తి పథకం అద్భుతంగా జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ మాగాపు బాబురావు,మాజీ మండల ప్రెసిడెంట్ ముంద్రు మధుసూదన్ రావు, తైలం గంగాధర్, జనసేన పార్టీ అధ్యక్షుడు చారపు రాయుడు,బిజెపి కార్యదర్శి అయినాల శ్రీనివాస్,నీటి సంఘం అధ్యక్షుడు కీర్తి గంగరాజు మాజీ మండల ప్రసార కార్యదర్శి జొన్నల శ్రీనివాస్ కుమార్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జొన్నల రాంబాబు(నాని), క్లస్టర్ ఇంచార్జ్ అడబాల వీరభద్రం, సొసైటీ డైరెక్టర్ పాలపాటి నాగేశ్వరావు,శ్రీ పోచమ్మ గండి డైరెక్టర్ సూర్య వెంకటేశ్వర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కాల బూరయ్య, కొమరం నాగు, తురం పెంటన దొర, వీరేటి బ్రహ్మాజీ,విద్యా కమిటీ చైర్మన్ సామి రెడ్డి రామకృష్ణ, పేరుగాని ఏసుబాబు, పుట్టపల్లి మల్లేష్ పాతాళ పండు బూరుగు చిన్ని సవలం రామకృష్ణ కొమరం రామకృష్ణ,దివిటి అంజి ఈత శివాజీ,గార్లంక సూర్య రావు కూటమి నాయకులందరూ పాల్గొనడం జరిగింది.

# ఏజెన్సీలో మాదకద్రవ్యాలు నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉంది...

## రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్





రంపచోడవరం సెప్టెంబర్ 29 (ఎల్లో సింగం ప్రతినిధి)

సోమవారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారితో, సబ్ డి ఎఫ్ ఓ తో, ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ తో, పోలీస్ ఇన్స్పెక్టర్ తో, ఏజెన్సీ డీఈవో తో, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లతో హార్టికల్చర్ పి హెచ్ యు తో, వైద్యాధికారులతో,ఎంపీడీవోతోఅదేవిధంగా అన్ని మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలతోమాదకద్రవ్యాలు నిర్మూలించే విధంగా ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించిన అధికారుల కోఆర్డినేషన్తో ఏజెన్సీలో ఎక్కడ మాదకద్రవ్యాలు లేకుండా నిర్మూలించే బాధ్యత మన అందరిపై ఉందని ఆయన అన్నారు. ఎంపీడీవోలతో ఎస్ హెచ్ ఓ లు కోఆర్డినేషన్తో ప్రతి గ్రామంలో మాదకద్రవ్యాలు నిర్మూలించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో పోలీస్ శాఖ ద్వారా ఎన్ని చెక్ పోస్టు ఏర్పాటు చేసింది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలో ఏ ఏ మండలాల్లో ఎక్కువ డ్రగ్స్ ఉన్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలో ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ సింటమ్స్ ఉన్న వారిని గుర్తించి నివేదిక సమర్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో ఎన్ని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు ఉన్నది యాంటీ డ్రగ్స్ కు సంబంధించిన ఎన్ని కేసులు నమోదు చేసింది ఆయన ఆరా తీశారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలలో, మండల పరిషత్ పాఠశాలలలో ఎంతమంది విద్యార్థులు డ్రాప్ అవుట్ అయి ఉన్నది నివేదిక తయారుచేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏజెన్సీలో మాదకద్రవ్యం అయినటువంటి గంజాయి మొక్కలు పెంచకుండా వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాలు పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించి మాదకద్రవ్యాలు నివారించే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. అడవి శాఖ ద్వారా ఎక్కడ గంజాయి మొక్కలు వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది వివిధ గ్రామాలు గంజాయి నిర్మూలనకు సంబంధించిన సర్వే చేసి నిర్మూలనకు సంబంధించిన డేటా సమర్పించాలని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్, సబ్ డి ఎఫ్ ఓ అనూష, ఏజెన్సీ డీఈవోవై.మల్లేశ్వరరావు, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ఎస్ నాయుడు, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు కె.సావిత్రి, రామ్మోహన్,ఎంపీడీవోవై.రాజబాబుపీహెచ్ ఓ దేవదానం, ఉద్యానవన శాఖ అధికారి ముత్తయ్య, ఎస్ఎంఐ ఈఈ సుబ్బయ్య, డాక్టర్ కేథరిన్ సూపర్డెంట్ బి. కిషోర్, జ్యోతి రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం తక్షణమే ప్రకటించాలి

**- ఆదివాసి స్పెషల్ డిఎస్సి తక్షణమే ప్రకటించాలి.**

**- ఐటీడీఏ ద్వారా ట్రైకార్ రుణాలు మంజూరు చేయాలి.ఏపీ ఆదివాసి జేఏసీ.**





దేవిపట్నం సెప్టెంబర్ 29(ఎల్లో సింగం ప్రతినిధి):

షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమాకల చట్టం తక్షణమే ప్రకటించి ఆదివాసి ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం మండల కేంద్రంలో ఉన్న యుటిఎఫ్ భవనం నందు ఈరోజు ఆదివాసీల అఖిలపక్ష సమావేశం ఆదివాసీ నిరుద్యోగుల సంఘం,ఆదివాసీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు సమావేశంలో మాట్లాడుతూ 2025 మెగా డీఎస్సీ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడంతో ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.కావున ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం చేయాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం తక్షణమే ప్రకటించి ఆదివాసి స్పెషల్ డిఎస్సి తక్షణమే ప్రకటించాలని,ఐటీడీఏ బైలా మరియు గురుకుల బైలా ప్రకారం ఉపాధ్యాయ ఉద్యోగ నియమకాలు,ప్రమోషన్స్ మరియు బదిలీలు జరగాలని,ఎన్నికల ముందు ఏపీ సీఎం అరకలో స్థానిక ఆదివాసీ నిరుద్యోగులకు వందశాతం ఉద్యోగాలు భర్తీ చేసేందుకు జీవో నెంబర్ 3 పునరుద్ధరించి ప్రత్యామ్నాయ జీవో ఇస్తానన్న హామీ నిలబెట్టుకోవాలన్నారు.ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేయాలని,ఐటీడీఏ ద్వారా ట్రైకార్ రుణాలు ఆదివాసీ నిరుద్యోగ యువతకు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసి నిరుద్యోగులంతా శాంతియుత ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నాయకులు పంతు బాలకృష్ణ, ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,మడకం బంగారు బాబు,మడి మురళి,గుమ్మడి లోవ ప్రసాద్,పులి అశోక్,అడ్వకేట్ మడివి రవితేజ,దూసరికనకదుర్గ,పద్మ,రత్నాకర్,పి. రాజ్ కుమార్,సిహెచ్ విద్యాసాగర్ నడిపూడి సంజీవరెడ్డి,సర్పంచ్ వేట్ల విజయ,తీగల బాబురావు ఆదివాసి నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ రోజు బ్రతుకుపై ఆశ..



**- జాయింట్ సర్వేకు ఆదేశించిన కలెక్టర్.**

**- ఎట్టకేలకు ఆదివాసీల కష్టానికి ఫలితం.**

**- హర్షం వ్యక్తం చేసిన రామన్న గూడెం ఆదివాసీలు.**

**- ఎనిమిది రోజులుగా సాగిన ఆదివాసీల దీక్ష.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

బతుకమ్మ పండుగ రోజు బతుకు పై ఆశ కలిగినట్లుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రామన్నగూడెం ఆదివాసి ప్రజలకు తీపి కబురు తెలిపారు. ఏళ్ల తరబడి పోరాటాలు చేస్తూ న్యాయం కోసం ఎదురుచూస్తున్న రామన్నగూడెం ఆదివాసీల కోరిక నెరవేరినట్లయింది. చాపల కాలం నుండి పట్టాలు కలిగి ఉన్న భూములను ఫారెస్ట్ అధికారులు రిజర్వ్ ఫారెస్ట్ లో కలుపుకొని వివాదం జరుగుతున్న నేపథ్యంలో ఆదివాసీలు సాగు భూమి కోసం పోరాటం చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మూడు సర్వే నెంబర్లలో జాయింట్ సర్వేకు ఆదేశాలిచ్చారు. దీంతో చిన్న పెద్ద ముసలి ముతక దాదాపు 200 మంది ఆదివాసీలు ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న దీక్షను విరమించారు. రామన్నగూడెం గ్రామ రెవిన్యూ సర్వే నెంబర్ :30,36,39 లలో ఉన్న రెవిన్యూ మరియు అటవీ భూముల మధ్య జాయింట్ సర్వే నిర్వహించడం కోసం జిల్లా కలేక్టర్ ఆదేశాలు జారీ చేయటంతో సోమవారం రాత్రి దీక్షను విరమించారు. ఏది ఏమైనా అకౌంటుత దీక్షతో గత ఎనిమిది రోజులుగా దాదాపు 200 మంది రాత్రి పగలు ఎండ వాన తేడా లేకుండా చిన్న పెద్ద ముసలి ముతకతో నిరాహార దీక్ష చేసిన ఆదివాసీల ఐక్యతకు నిదర్శనమే కలెక్టర్ ఆదేశాలు అని చెప్పక తప్పదు.ఈసారైనా కలెక్టర్ ఆదేశాలు మంచి ఫలితాలను ఇచ్చి ఆదివాసీల కష్టాలు తొలగిపోతాయని ఆశిద్దాం.

# పి ఎ సి ఎస్ నూతన భవన నిర్మాణం కొరకు ప్రతిపాదన చేసిన పాలకవర్గం

## విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎస్ కోట ఎమ్మెల్యే సహకారం పొందాలని ఏకగ్రీవ తీర్మానం



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి సెప్టెంబర్ 29:-

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సర్వసభ్య సమావేశం పి ఏ సి ఎస్ చైర్మన్ కోళ్ళ వెంకటరమణ అధ్యక్షతన సోమవారం పి ఎ సి ఎస్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతు 01. కనీసం 10 సెంట్లు వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు రూ 400 లు చెల్లించి సభ్యత్వం పొందాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు ఒక ఎకరం వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు 12% వడ్డీ రేటు చొప్పున రూ 5 లక్షల వరకు రుణ సహాయం పొందుటకు అవకాశం ఉందని అది ప్రతి ఒక్క రైతుకి ప్రచారం చేయాలని పిఎసిఎస్ నూతన భవనం నిర్మాణం కోసం విశాఖ గౌ "పార్లమెంట్ సభ్యులు శ్రీ మతుకుమిల్లి శ్రీ భరత్ శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ళ లలితకుమారి గారి యొక్క సహకారం కోరాలని పాలకవర్గ సభ్యులు అందరూ ఏకగ్రీవ తీర్మానం చేశారు ఈ సమావేశంలో డైరెక్టర్లు బూసాల సూర్యనారాయణ, గొంప పోతునాయుడు పి ఏ సి ఎస్ ఇన్చార్జి సీఈఓ చైతన్య మరియు వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు,పి ఏ సి ఎస్ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# కొత్తగూడెం ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం"



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేరు వేరుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశము కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారి ఆదేశానుసారం ఈ రోజు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘం యొక్క స్ట్రక్చర్ కమిటీ సభ్యులు గత 5 నెలలలో జరిపిన స్ట్రక్చర్ కమిటీ సమావేశలలో ఇప్పటివరకు పరిష్కారం కానీ డిమాండ్లను ఇంచార్జి జిఎం గారు కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల యొక్క అమలుకు సాధ్య సాధ్యలను పరిశీలించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిఎం గారితో పాటు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ నందు కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి సముద్రాల సుధాకర్, పాల్గొన్నారు. ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ నందు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి.నాగరాజు, స్ట్రక్చర్ కమిటీ మెంబర్స్ టి. నాగార్జున, జి. సీత రామరాజు పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా కొత్తగూడెం ఏరియా ఇంచార్జి జిఎం ఎం. శ్రీ రమేష్, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కిష్టారం ఓసీ ఎం.వి. నరసింహారావు, డిజిఎం (ఈ &ఎం) ఏరియా స్టోర్స్ ఐవిఎస్.బి లక్ష్మణమూర్తి, మెడికల్ సూపర్డెంట్ ఎం.పరశురాములు, ఎస్.ఈ. (ఐఈడి) నాగభూషణం, డివై ఎస్ఈ (ఈ ari ఎం) ఏరియా వర్క్ షాప్ బి. శంకర్, ఫైనాన్స్ మేనేజర్ ఎం.రమేష్, డివైపిఎం (పర్సనల్) గోవర్ధన హరీష్, సీనియర్ పర్సనల్ మేనేజర్ మజ్జి. మురళీ, వెల్ఫేర్ ఆఫీసర్ ట్రైనీ (పర్సనల్) ఎం.డి. ఖలీల్ అహ్మద్, కే. శ్రీనివాస్, మేనేజ్మెంట్ ట్రైనీ (పర్సనల్) ఎస్.కే. షకీల్, డి.కావ్య, ఇతర పర్సనల్ డిపార్ట్మెంట్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణ లో భాగంగా పేద మధ్య తరగతి ప్రజలుకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం

## రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

రంపచోడవరం సెప్టెంబర్ 29(ఎల్లో సింగం ప్రతినిధి):

అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీ లో మండల అధ్యక్షుడు బుజ్జి బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి కిరాణా దుకాణాలు లో ప్రజలను కలుస్తూ నూతన జీఎస్టీ సంస్కరణ విధానం కోసం వివరించారు ఏ ఏ సరుకుల పైన ప్రజలకు ఎంత లబ్ది చేకూరుతుంది అనే దాని గురించి వివరించారు. ప్రతీ కుటుంబానికి 15000/- వరకు లాభం కలుగుతుందని వ్యవసాయ యంత్రాంగాలపై 12% నుండి 5% కి తగ్గింది అని బియ్యం పాలు కూరగాయలపై 0% జీఎస్టీ అని ఐటీ ఉద్యగుల వరంగా జీఎస్టీ తగ్గింపు జీఎస్టీ సంస్కరణ వలన యువత వెలుగులు మరియు నూతన ఒరవడి ఆరంభమైంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనందరావు క్లస్టర్ ఇంచార్జీ జోగులు నిర్మలా యూనిట్ ఇంచార్జి లు లక్ష్మణ్ సుందర్ నరేంద్ర టీడీపీ సీనియర్



నాయకులు వీరమల్లు శివ పుష్పానందం శ్యామ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో ఎంపీ రఘురాం రెడ్డికి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ పర్యటనకు వచ్చిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కి పాల్వంచలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ ఛైర్మెన్ కొత్వాల శ్రీనివాస రావు నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో వందలాది మంది కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఎదురేగి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్వాలఎంపీ ని శాలువా బొకేలతో సత్కరించారు ఎంపీ పాల్వంచ లో పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, జాలె జానకి రెడ్డి,బద్ది కిషోర్, వై వెంకటేశ్వర రావు, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, ఉండేటి శాంతి వర్ధన్, ఎస్ కె చాంద్ పాషా, డిష్ నాగేశ్వర రావు, ఎర్రంశెట్టి మధు, వాసుమల్ల సుందర్ రావు, పాకలపాటి రోశయ్య చౌదరి, షేక్



భాషా, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, కటుకూరి శేఖర్ కొత్తపల్లి రవి, శ్రీలతా రెడ్డి, బండి నాగరాజు, బోగిని సందీప్, వాసుమల్ల సోమయ్య, బొందిలి రాంబాబు, కాపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ వ్యాఖ్యలను ఖండించిన కంచికచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు..

నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్

బాలకృష్ణ గురించి మాట్లాడే స్థాయి నీది కాదు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్. బసవ తారకం క్యాన్సర్ హస్పిటల్ ద్వారా వేలాది మంది బాధితులకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు చేయిస్తూ ఎన్నో వేల మందికి ప్రాణం పోస్తున్నారు బాలకృష్ణ.. వరుసగా 3 సార్లు హిందూపురం నుండి గెలిచిన చరిత్ర బాలకృష్ణ గారిది.. అసలు రాష్ట్రంలో వైకాపా ఓడిపోతే మొదట రాజీనామా చేస్తానన్న నువ్వు ముందు మాట మీద నిలబడి రాజీనామా చేసి మాట్లాడు.వైకాపా హయంలో అసెంబ్లీ లో మంత్రులు లకార భాషతో మాట్లాడినపుడు



వాళ్ళు ఏం తాగి వచ్చారని ఆ రోజు అడగలేకపోయావు ఏంటి సూపర్ సిక్స్ హామీలు అమలుతో మీ గుండెల్లో గుబులు మొదలయ్యింది.మెడికల్ కాలేజీల గురించి అసలు మాట్లాడే నైతిక హక్కు మీకు ఉందా సిగ్గు లేకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి బటన్ నొక్కుడు పేరుతో వేలకోట్లు ప్రజాధనాన్ని దోచుకున్నారు ..నందిగామ నియోజకవర్గాన్ని అడ్డగోలుగా దోచుకుని ఇవాళ గురుగింజ కబుర్లు చెప్తున్న అరుణ్ కుమార్ నోరు అదుపులో పెట్టుకోక పోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం

# అన్నవరం గ్రామంలో ఆర్సీఎం చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్



వీరులపాడు ఎల్లో సింగం రిపోర్టార్

మండలం వి అన్నవరం గ్రామంలో ఆర్సీఎం చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని కూటమి నేతలతో కలిసి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .

# "అఖిల భారత డ్వాక్రా బజారు - 2025" (సరస్ ఎగ్జిబిషన్) ప్రారంభం



విజయనగరం ఎల్లో సింగం న్యూస్

విజయనగరం ఉత్సవాల్లో భాగంగా మాన్సాస్ గ్రౌండ్ లో (బాలాజీ జంక్షన్ దగ్గరలో) ఏర్పాటు చేసిన "అఖిల భారత డ్వాక్రా బజారు - 2025" (సరస్ ఎగ్జిబిషన్) ను రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ , పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు డీసీసీబీ చైర్మన్ శ్రీ కిమిడి నాగార్జున తో పాటు కలిసి ప్రారంభించిన స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ...

# వినాయక జువెలరీస్ షాపును ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్



కంచికచర్ల : ఎల్లో సింగం రిపోర్టార్

కంచికచర్ల జుజ్జూర్ రోడ్ నందు కంచికచర్ల మార్కెట్ చైర్మన్ శ్రీ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) కూటమినేతలతో కలిసి నూతనముగా ఏర్పాటు చేసిన వినాయక జువెలరీస్ షాపును ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , ఈ మేరకు వినాయక జువెలరీస్ షాపు యాజమాన్యంకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రకృతి వ్యవసాయ రంగం పై కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్ష

రాజమహేంద్రవరం,ఎల్లో సింగం

జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి సోమవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు, డీ ఆర్ డీ ఏ, డ్వామా, ఉద్యాన, ఏపీ ఎంఐపీ, పశు సంవర్ధక, మార్కెటింగ్ అధికారులు,మేనేజర్‌లతో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఆశావహ దృక్పథం, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ విస్తరణ కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి, ప్రతి అధికారి ఒక్కో గ్రామాన్ని పర్యవేక్షిస్తూ ప్రారంభ దశలో 6 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం గ్రామంలోని రైతులందరూ ఆచరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# తక్కువ జీఎస్టీ ధరలతో సూక్ష్మ సేద్యం సాగు పరికరాలు

## జిల్లా కలెక్టర్

మచిలీపట్నం, ఎల్లో సింగం

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు జిఎస్టి 2.0 ధరలతో సూక్ష్మ సేద్యం సాగు పరికరాలు డ్రిప్, స్ప్రింకర్లు లభిస్తాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులను కోరారు.సోమవారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డిఓ కే స్వాతి, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పీడీ రత్నాచార్యులుతో కలిసి సూక్ష్మ నీటిపారుదల శాఖకు సంబంధించిన సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అవగాహన గోడ పత్రిక ఆవిష్కరించారు.సూక్ష్మ సేద్యం పద్ధతిలో సాగు చేపట్టే రైతులకు డ్రిప్, స్ప్రింకర్లు తక్కువ ధరకే లభిస్తాయని, ఆయా పరికరాలపై జిఎస్టి 12 శాతం నుంచి ఐదు శాతానికి తగ్గిందని, దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 2.5 శాతం తగ్గింపుతో పరికరాలను అందిస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కలెక్టర్ కోరారు.



# శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల అన్న ప్రసాదం

- సివిల్ ఇంజనీర్ డిపార్ట్మెంట్ కొత్తగూడెం ఏరియా
- ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సివిల్ ఏజీఎం రామకృష్ణ జయ శ్రీ దంపతులు
- 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లో ఘనంగా శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సివిల్ ఏజిఎం రామకృష్ణ వారి సతీమణి జయ శ్రీ విచ్చేసి దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏజిఎం రామకృష్ణ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా సివిల్ డిపార్ట్మెంట్ నందు శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రులు నిర్వహిస్తూ దాదాపుగా వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు మీడియా మిత్రులకు అమ్మవారి కరుణ కటాక్షాలు అందరి మీద ఉండాలని కోరుకుంటున్నా నాని వారన్నారు. అనంతరం ఆలయ పూజారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దేవీ నవరాత్రులు సివిల్ డిపార్ట్మెంట్ ద్వారా వైభవంగా నిర్వహించడం జరిగిందని డిపార్ట్మెంట్ ద్వారా వైభవంగా నిర్వహించడం జరిగిందనినవరాత్రులు ప్రతిరోజు అఖండ దీపారాధనలతో ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగుతుందనీ ప్రతి ఒక్కరిపై కరుణ కటాక్షాలు అష్టైశ్వర్యాలు ధన ధాన్యాలు సమృద్ధిగా అందరికీ చేకూరాలని దుర్గ దేవిని కోరుకుంటున్నామని జై బోలో దుర్గ భవానికి జే అంటూ భక్తి నినాదాలతో ముక్తకంఠంతో ప్రతి ఒక్కరు ఆ దుర్గామాతని స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్ డిపార్ట్మెంట్ సిబ్బంది అవుట్సోర్సింగ్ సిబ్బంది యూనియన్ నాయకులు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎస్ జయలక్ష్మి అధ్యక్షతన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెంలో డాక్టర్ ఎస్. జయలక్ష్మి అధ్యక్షతన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎం &™వాచ్ ఓ ) మాట్లాడుతూ, జిల్లాలో పీసీ & పీఎన్డీటీ చట్టాన్ని మరింతగా బలపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అల్ట్రాసౌండ్ యంత్రాలను అనుమతి లేకుండా ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తరలించరాదు అని స్పష్టంగా హెచ్చరించారు. ఫారం–బీ(ఫారం –బి ) లో నమోదు అయిన వైద్యులకే అల్ట్రాసౌండ్ ప్రక్రియలు నిర్వహించే అనుమతి ఉంటుందని, ఇతరులు అలాంటి ప్రక్రియలు నిర్వహిస్తే వారిపై పీసీ & పీఎన్డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అన్ని అల్ట్రాసౌండ్ కేంద్రాలు తప్పనిసరిగా అవసరమైన రికార్డులను నిర్వహించాల్సిన అవసరం ఉంది అని డిఎంఅండ్హెచ్ఒ పేర్కొన్నారు.అదేవిధంగా, పీసీ & పిఎండీటీ చట్టానికి సంబంధించిన ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా వాట్సాప్ నంబర్: 7675039167 ని ప్రారంభించినట్టు తెలిపారు. ప్రజలు ఈ నంబర్ ద్వారా తమ ఫిర్యాదులను పంపవచ్చని డిఎంఅండ్హెచ్ఒ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో డా. ముకంరేశ్వరరావు, డా. అనూష, డా. పుల్లారెడ్డి, డా. తేజస్వి, ఎండీ . ఫైజ్ మొహియుద్దిన్, చి. శ్రీనివాస్, రామదేవి పరంగైనీ పాల్గొన్నారు.



# 89వ వార్డు చంద్రనగర్ లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రోగ్రాం

విశాఖ సెప్టెంబర్ 29(ఎల్లో సింగం)

89వ వార్డు చంద్రనగర్ లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రోగ్రాం 89వ వార్డు కార్పొరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ సభ్యులు దాడి వెంకట రమేష్ ఆధ్వర్యంలో స్థానిక డ్వాక్రా గ్రూపులు సమక్షంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సివిల్ మెటలర్జీ డిపార్ట్మెంట్ రాధాకృష్ణ ,సివిల్ సప్లైస్ ఆర్ ఐ లక్ష్మి , వార్డు అధ్యక్షులు, PACS చైర్మన్ బొడ్డేటి విజయకుమార్, %జూ% శ్రీనివాసు,కలింగ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్నాడ రమణ, క్లస్టర్ ఇన్చార్జి దాడి సురేష్, వార్డు కార్యదర్శి గవ్వ భాస్కర్, తెలుగుదేశం నాయకులు యానాపు వెంకటరావు, ఈశ్వరరావు, జాజరపు బాబ్జీ, సిఎమ్ కవిత మరియు డ్వాక్రా సంఘాల ఆర్పీలు మరియు సభ్యులు పాల్గొన్నారు.లి



# శరన్నవరాత్రులు భాగంగా వి అన్నవరం లో కనకదుర్గ మాత విగ్రహాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్





వీరులపాడు ఎల్లో సింగం రిపోర్టార్

మండలంలో వి అన్నవరం గ్రామంలో శరన్నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమం విశేషంగా జరిగింది. గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ మాత విగ్రహాన్ని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల సంక్షేమం కోసం అమ్మవారిని ప్రార్థించారు. ఆలయ పరిసరాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, శ్రద్ధాభక్తులతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే గ్రామస్తులతో మమేకమై, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ, "శరన్నవరాత్రులు మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీక. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక కూటమి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం అన్నప్రసాద వితరణ కూడా నిర్వహించబడింది. గ్రామస్థులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వారిని ఆత్మీయంగా ఆహ్వానించి, ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర పచ్చళ్ళు సెంటర్ని ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్

కంచికచర్ల : ఎల్లో సింగంరిపోర్టార్



కంచికచర్ల టౌన్ శివాలయం రోడ్ నందు కంచికచర్ల మార్కెట్ చైర్మన్ శ్రీ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) కూటమి నేతలతో కలిసి నూతనముగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర పచ్చళ్ళు సెంటర్ ని ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , ఈ మేరకు శ్రీ వెంకటేశ్వర పచ్చళ్ళు సెంటర్ యాజమాన్యంకు శుభాకాంక్షలు తెలియజేశారు.